క్లుప్తంగా

చెత్త సేకరణ బుట్టల పంపిణీ



చెత్త సేకరణ బుట్టలు పంపిణీ చేస్తున్న నాయకుడు పాపారావు

దత్తిరాజేరు: గ్రామాల్లో ఇంటింటి నుంచి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందుకు ప్రభుత్వం సరఫరా చేసిన డస్ట్ బిన్‌లను సరయ్యవలసలో ప్రజలకు సర్పంచ్ సాలాపు లక్ష్మి భర్త పాపారావు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సరయ్యవలస పంచాయతీకి 220 చెత్త సేకరణ బుట్టలు సమకూర్చిందని వివరించారు. ప్రజలు చెత్త ఆరుబయట, కాలువల్లో పారబోయ కుండా డస్ట్ బిన్‌లలో వేసి గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలని సూచించారు.

వృద్ధాశ్రమానికి ఆర్థిక సహకారం



ఆశ్రమ నిర్వాహకులకు నగదు అందజేస్తున్న శ్రీను

చీపురుపల్లి: పట్టణంలోని బాపూజీ వృద్ధాశ్రమానికి గరివిడి పట్టణంలోని సహాయ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఉప్పు శ్రీను రూ.10 వేల ఆర్థిక సహకారం సోమవారం అందజేశారు. తన భార్య పార్వతి జయంతిని పురస్కరించుకుని ఆశ్రమానికి నగదు అందజేయడంతో పాటు వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. సహాయ్ సంస్థ సభ్యులు కుమార్, కాంతారావు, పక్కి శ్రీను, దుబాయ్ శంకర్, చినప్పలనాయుడు, తిలక్, బాలకృష్ణ, ఆశ్రమ నిర్వాహకులు తంగుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం' నేడు

దత్తిరాజేరు: మండలంలోని కోరపు కృష్ణాపురంలో బుధవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు అదే గ్రామానికి చెందిన పీఏసీఎస్ అధ్యక్షుడు సుమల శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు.ఎమ్మెల్యే బొత్స అప్పలనరయ్య గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకోనున్నారని పేర్కొన్నారు. సంబంధిత సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

ఉజ్వల పథకంతో పేదలకు మేలు

చీపురుపల్లిరూరల్(గరివిడి): ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంతో పేదవారికి ఎంతో మేలు చేకూరు తుందని బీజేపీ మండలఅధ్యక్షుడు ఇప్పిలి నీలకంఠం అన్నారు. మండలంలోని రామలింగాపురం గ్రామాని కి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ఉజ్వల యోజన పథకం కింద ఉచితంగా గ్యాస్ స్టవ్,సిలిండర్లను పట్ట ణంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ స్టవ్, సిలిండర్లు అందిస్తోందని చెప్పారు.

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం

జామి: మండల కేంద్రంలో గ్రామసచివాలయ, రైతుభరోసా కేంద్రాల నూతన భవనాలను జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభిస్తారని ఎంపీడీఓ ఎం.సతీష్ మంగళవారం తెలిపారు. సంబంధిత సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

రేపు గొట్లాంలో...

బొండపల్లి: మండలంలోని గొట్లాంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల నూతన భవనాలను ఈనెల 26వ తేదీన గజపతినగ రం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ప్రారంభించనున్నారని ఎంపీపీ చల్లా చలంనాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉద యం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈకార్యక్రమానికి మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు హాజరుకావాలని కోరారు.

సాయినామ సంకీర్తన



షిర్డీసాయి ఆలయంలో భజన చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

శృంగవరపుకోట: ఆశ్వయుజ శుద్ధ దశిమి రోజున బాబా సమాధి చెందిన సందర్భంగా స్థానిక పుణ్యగిరి రోడ్డులోని షిర్డీసాయి ఆలయంలో మంగళవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు షిర్డీసాయి నామ సంకీర్తన కార్యక్రమం ఆలయ సేవా కమిటీ కమిటీ సభ్యులు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిరిర్విరామంగా సంకీర్తనలు పాడుతూ భజన చేశారు.అనంతరం బాబాకు హారతి ఇచ్చారు. ఆలయ నిర్వాహక సభ్యులతో పాటు, భక్తులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం

- వేపాడ మండలంలో ముగిసిన సురక్ష వైద్యశిబిరాలు
- శిబిరాల్లో వైద్యసేవలు పొందిన వారి సంఖ్య 6,370
- ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేసిన కేసులు 193
- శిబిరాల్లో 172 రకాల మందులు, కళ్లద్దాలు ఉచితంగా పంపిణీ



ఆతవలో 104లో మహిళకు ఈసీజీ తీస్తున్న ఏఎన్‌ఎమ్ సైరాబీబి (ఫైల్)



పాటూరు శిబిరంలో నేత్రపరీక్షలు చేస్తున్న ఆప్తాలమిక్ (ఫైల్)

ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల ద్వారా సేవలు పొందిన, ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రిఫర్ చేసిన వారి వివరాలు

సచివాలయం	శిబిరాలకు హాజరైన వారు	జనరల్ ఓపీ	హైపర్ టెన్షన్	గైనిక్	ఆప్తాలమిక్	ఇతర పరీక్షలు	రిఫర్ చేసిన కేసులు
రామస్వామిపేట	233	35	30	25	62	81	07
పాటూరు	328	98	64	21	72	73	10
కొండగంగుబూడి	317	108	75	20	50	64	01
సోంపురం	341	71	91	11	61	107	10
ఆతవ	354	123	53	72	72	34	19
బల్లంకి	352	201	38	00	77	36	13
బానాది	407	178	87	15	68	49	09
దబ్బిరాజుపేట	406	201	42	26	73	64	15
జాకేరు	456	228	82	09	76	70	11
కుమ్మపల్లి	458	249	60	18	73	58	17
నల్లబిల్లి	454	262	43	22	72	55	09
శింగరాయి	462	227	73	12	82	68	10
వల్లంపూడి	452	186	87	45	63	71	11
వావిలపాడు	471	220	80	09	96	66	17
వీలుపర్తి	452	205	56	18	81	92	19
ఎన్.కె.ఆర్.పురం	457	244	60	11	84	58	15



వావిలపాడులో నిర్వహించిన వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలు (ఫైల్)



సురక్ష శిబిరాలను విజయవంతం చేసిన నేపథ్యంలో వేపాడ వైద్యాధికారి ధరణిని అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు (ఫైల్)

వేపాడ: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను సెప్టెంబర్ 30న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు సూపర్‌స్పెషాలటీ వైద్యసేవలను గ్రామాల్లోనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తోంది. మండలంలో ఈ కార్యక్రమం ఈనెల 20తో విజయవంతంగా ముగిసింది. వేపాడ, బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 16 గ్రామ సచివాలయాల్లో నిర్వహించిన సురక్ష వైద్యశిబి రాలకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ముందుగానే వైద్యశిబిరాల షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటిం చింది. బొద్దాం పీహెచ్‌సి పరిధిలో కొండగంగుబూడి, రామస్వామిపేట, పాటూ రు, సోంపురం గ్రామ సచివాలయాలు, వేపాడ పీహెచ్‌సీ పరిధిలో జాకేరు, శింగరాయి, దబ్బిరాజుపేట, ఆతవ, వల్లంపూడి, నల్లబిల్లి, వావిలపాడు, కుమ్మప ల్లి, వీలుపర్తి బల్లంకి, బానా ది, నీలకంఠ రాజపురం సచివాలయాలు ఉన్నాయి. ఆ యా గ్రామాల సర్పంచ్‌లు ఎంపీడీఓ, తహసీల్దార్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆ రోగ్య సురక్ష శిబిరాల్లో 6,370 మంది వైద్యసేవలు పొందారు. వీరిలో 193 మందిని మెరుగైన వైద్యం, శస్త్రచికిత్సల కోసం ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు వైద్యులు రిఫర్ చేశారు. ఈ శిబిరాల్లో జనరల్ ఫిజీషియన్, ఆర్థో, గైనకాలజీ, పీడియాట్రిక్, ఆప్తాలమిక్ తదితర విభాగాల వైద్యనిపుణులు తమ సేవలు అందించారు. శిబిరాల్లో 172 రకాల మందులు, ఎమర్జెన్సీ కిట్లు, ఈసీజీ పరికరాలు అందుబాటులో ఉంచారు. 11రకాల వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందుల కిట్లు, కళ్లద్దాలు అందజే శారు. ఈశిబిరాలను ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించారు.

అయిదు దశల్లో...

జగనన్న ఆరోగసురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం తొలుత ఈ కార్యక్రమంపై ప్రజలకు సెప్టెంబర్ 15 నుంచి విస్తృతంగా అవగాహన కల్పించింది. వలం టీర్లు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని,లక్ష్యాన్ని ప్రజలకు వివరించారు. రెండో దశలో ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, సీహెచ్‌ఓలు, వలం టీర్ల బృందం ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సర్వే చేశారు. బీపీ,షుగర్, హిమోగ్లోబిన్, యూరిన్, స్పూటమ్(కళ్లె) పరీక్షలతో పాటు జ్వరంతో బాధపడుతున్న వారికి మలేరియా, డెంగీ లాంటి ఏడురకాల పరీక్షలను ప్రజలకు చేసి వాటి వివరాలను ఆరోగ్య సురక్ష యాప్‌లో నమోదు చేశారు. అలాగే ఆయా సచివాలయాల పరిధి లో వైద్యశిబిరాలు నిర్వహించే తేదీలతో టోకెన్‌లు జారీ చేశారు. మూడో దశలో ఆయా గ్రామ సచివాలయ పరిధిలో మెడికల్ క్యాంపు నిర్వహణ తేదీకి మూడు రోజుల ముందు వలంటీర్లు, ప్రజాప్రతినిధులు మరో మారు గృహసందర్శన చేసి వైద్యశిబిరాల తేదీని, స్థలాన్ని ప్రజలకు గుర్తు చేశారు. నాలుగో దశలో షెడ్యూల్ ప్రకారం శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్యసేవలు అంద జేశారు. మెరుగైన వైద్యం కోసం డాక్టర్లు సిఫార్సు చేసిన రోగులు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులను ఆరోగ్య శ్రీనెట్ వర్క్ ఆస్పత్రుల్లో చేర్పించి అవసరమైన వైద్యం అందేలా చేస్తూ, వారికి అందుతున్న సేవల నిరంతర పర్యవేక్షణ అయిదో దశలో భాగంగా కొనసాగుతోంది. ఇన్నిదశల్లో మండలంలో ఆరోగ్యసురక్షను విజయవంతం చేసిన వేపాడ,బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను, ఇతర అధికారులను ప్రజాప్రతినిధులు అభినందించారు.

ఊరిలోనే మెరుగైన వైద్యం



ఆస్పత్రుల చుట్టూ తిరగలేని మాలాంటి వృద్ధులకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఓ వరం. ఈ శిబిరాల ద్వారా గ్రామంలోనే మెరుగైన వైద్యసేవలు అందాయి. గ్రామంలో నిర్వహించిన వైద్యశిబిరానికి అన్ని విభాగాల డాక్టర్లు వచ్చి సేవలందించారు. నాకు కీళ్ల సంబంధిత సమస్య ఉంటే పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు.

– కొట్యాడ జోగినాయుడు, పాటూరు, వేపాడ మండలం

రూపాయి ఖర్చులేకుండా టెస్టులు చేశారు



ఆరోగ్యం బాగోలేక పట్టణాల్లోని ప్రైవేటు ఆస్పత్రులకు వెళితే ప్రయాణ చార్జీలు, వైద్యుల ఫీజులు, టెస్టులకు డబ్బులు ఖర్చయ్యేవి. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఊరిలోనే రూపాయి ఖర్చులేకుండా అన్ని పరీక్షలు చేశారు. శిబిరం వద్ద 104 వాహనంలో ఈసీజీ పరీక్ష ఉచితంగానే చేయించుకున్నాను. పేదలకు వైద్యసేవల విషయంలో ఈశిబిరాల ద్వారా చాలా మేలు జరిగింది.

– నంబారు రాము, ఆతవ, వేపాడ మండలం

జానపద కళలను కాపాడుకుందాం



కళాకారులను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ జోనల్ కన్వీనర్ సత్యనారాయణ, కళాపీఠం అధ్యక్షుడు కూర్మారావు

వేపాడ: అంతరించి పోతున్న జానపదకళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గిడుగు రామ్మూర్తి తెలుగు భాష- జానపద కళా పీఠం అధ్యక్షుడు బద్రి కూర్మారావు అన్నారు. కళా పీఠం ఆధ్వర్యంలో మండలంలోని కొండగంగుబూడి పంచాయతీ ఎస్.కోట సీతారాంపురంలో మంగళవా రం జానపద కళాకారులను మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోలు బొమ్మలాట,జముకులపాట, తప్పెటగుళ్లు, , దాసర్లు, బుడబుక్కలు,జంగాలు, డప్పులు, ధింసా, నృత్యాలు గౌరమ్మ పాటలు, బురకథలు అంతరించిపోతున్నాయన్నారు. వాటిని కాపాడుకునేందుకు కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ జోనల్ కన్వీనర్ మెరపల సత్యనారాయణ మాట్లాడుతూ కళలను కాపాడుకోవాలని, వంగపండు ప్రసాదరావు లాంటి వారు తమ పాటలతో ప్రజాగాయకులుగా ప్రసిద్ధి చెందారన్నారు. సేవా గరిడికళాకారుడు శ్రీ కోట అప్పలనాయుడుతో పాటు పలువురు కళాకారులను సన్మానించారు. కళాపీఠం సభ్యుడు పొట్నూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



బొండపల్లి మండల నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే అప్పలనరసయ్య

బొండపల్లి: మంత్రుల సామాజిక సాధికారత బస్సుయాత్ర నియోజకవర్గ కేంద్రం గజపతినగరంలోని మెంటాడ రోడ్డు జంక్షన్‌కు ఈనెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు చేరుకుంటుందని, ఈయాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులకు ఎమ్మెల్యే బొత్స అప్పలన రసయ్య పిలుపునిచ్చారు. బొండపల్లి మండల వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం విజయనగరంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో మంగళ వారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలు గున్నరేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను బస్సు యాత్రలో భాగంగా నిర్వహించే బహిరంగ సభలో మంత్రులు ప్రజలకు వివరిస్తారని తెలిపారు. అలాగే 'ఎందుకు ఆంధ్రా కు జగనే కావాలి' కార్యక్రమం నిర్వహణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారని చెప్పారు. బస్సు యాత్రకు ప్రతీ గ్రామం నుంచి పార్టీ కార్యకర్తలు, ప్రజలు వచ్చేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని నాయకులకు సూచించారు. ఎమ్మెల్సీ పి.సూర్యనారాయణమూర్తిరాజు(సురేష్‌బాబు), ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశ రావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు బి.వి.ప్రభాజీరాజు, ఎం.నారాయణమూర్తి రాజు, పార్టీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి పల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.

దసరా సందడి



చీపురుపల్లి: సోమవారం మహిషాసురమర్ధిని అలంకరణలో చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారు



శృంగవరపుకోట: ఎస్.కోటలోని దారగంగమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు తదితరులు



రాజరాజేశ్వరిదేవిగా చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారు



జామి: అలమండలో రాజరాజేశ్వరీదేవి అలంకరణలో దుర్గాదేవి అమ్మవారు



బొండపల్లి: దేవుపల్లిలో రాజరాజేశ్వరీదేవి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



దత్తిరాజేరు: కోమటిపల్లిలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



లక్కవరపుకోట: ఎల్.కోటలో సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



కొత్తవలస: నరపాంలో దసరా ఉత్సవాల్లో భాగంగా చిన్నారుల కోలాటం



శృంగవరపుకోట: ఎస్.కోట దుర్గాదేవి ఆలయంలో భక్తులకు ప్రసాదం పంచుతున్న ఎమ్మెల్సీ రఘురాజు దంపతులు



కొత్తవలస: నరపాంలో వివిధ వేషధారణలో చిన్నారులు

శృంగవరపుకోట: దసరా పండగను మండల ప్రజలు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఇళ్లలో, ఆలయాల్లో అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఎస్.కోట గ్రామదేవత దారగంగమ్మను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు దర్శించుకున్నారు.

అన్నదానం

ఎస్.కోటదేవీ జంక్షన్‌లోని దుర్గాదేవి ఆలయంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు దంపతులు మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.

అమ్మవారికి విశేష పూజలు

దత్తిరాజేరు: నవరాత్రి ఉత్సవాలు మంగళవారంతో ముగియడంతో పెదకాద ,కోమటిపల్లి, మరడాం, పెదమానాపురం,గడసాం గ్రామాల్లోని దేవీ మండపాల్లో విశేష పూజలు నిర్వహించారు.

పాటూరులో..

వేపాడ: పాటూరు దుర్గాదేవీ ఆలయంలో భవానీ మాలాధారణ భక్తులు, మహిళలు మంగళవారం సామూహిక కుంకుమార్చన చేశారు.

పెదవేమలిలో.

గంట్యాడ: పెదవేమలి దుర్గాదేవి ఆలయంలో భక్తులు మంగళవారం విశేషపూజలు నిర్వహించారు.

అలమండలో..

జామి: అలమండ దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు మంగళవారం రాజరాజేశ్వరీ దేవి అవతారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు వరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

కొత్తవలస: నరపాం, వీరభద్రపురం గ్రామాల్లో సమరసతా సేవా ఫౌండేషన్ ధార్మిక సమితి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు మంగళవారం నిర్వహించారు. చిన్నారులు బాణాలతో వీధుల్లో ఇంటింటికీ వెళ్లి దసరా పాటలు పాడారు. వివిధ వేషధారణాలతో చిన్నారులు అలరించారు. చిన్నారుల కోలాటం అలరించింది.

సామూహిక కుంకుమార్చన

లక్కవరపుకోట: స్థానికసీతారామలక్ష్మణస్వామి ఆలయంలో దుర్గాదేవీ మండపం వద్ద సోమవారం రాత్రి మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు.

అపరాజితాదేవిగా అమ్మవారి దర్శనం

బొండపల్లి: దేవుపల్లిలోని రాజరాజేశ్వరీదేవి భక్తులకు అపరాజితాదేవిగా మంగళవారం దర్శనం ఇచ్చారు.అర్చకులు ధూసి శ్రీధర్‌శర్మ భక్తులతో పూజలు, అభిషేకాలు చేయించారు.

మహిషాసురమర్దినిగా..

చీపురుపల్లి: పట్టణంలోని కనకమహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు సోమవారం మహిషాసురమర్దినిగా, మంగళవారం రాజరాజేశ్వరి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం అమ్మవారిని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ దంపతులు దర్శించుకున్నారు.

రూ. 2 కోట్లతో బీటీ రోడ్డు



సాతాంవలస -పెరుమాళి బీటీ రోడ్డు

మెరకముడిదాం: మండలంలోని సాతాంవలస గ్రామం నుంచి తెర్లాం మండలం పెరుమాళి వరకు రూ.2 కోట్లతో 3.3 కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మాణం పూర్తయింది. ఎన్నోఏళ్ల తమ కల సాకారం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మెరకముడిదాం మండలం, తెర్లాం మండలాలను అనుసంధానించే ఈ మార్గంలో నిత్యం చాలా మంది రాకపోకలు సాగిస్తుంటారు. గ్రావెల్ రోడ్డు కావడంతో ఈ మార్గంలో వర్షాకాలంలో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ఈ రోడ్డును తారురోడ్డుగా అభివృద్ధి చేయాలని సాతాంవలస,పెరుమాళితో పాటు రెండు మండలాల్లోని పలుగ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. కొన్నినెలల క్రితం ఈరహదారి విషయాన్ని రెండు మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లారు. వారిరువురూ స్పందించి తారు రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరు చేయించారు. ఈ నిధు లతో తాజాగా తారురోడ్డు నిర్మాణం పూర్తయింది. తమ సమస్యను పరిష్కరించిన మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావుకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్సవానికి సిరిమాను సిద్ధం



పూజలందుకుంటున్న సిరిమాను

విజయనగరం టౌన్: పైడితల్లమ్మ ఉత్సవానికి సిరిమాను సిద్ధమైంది. హుకుంపేటలో ఉన్న పూజారి బంటుపల్లి వెంకటరావు ఇంటివద్ద ఉన్న చింతమానును సిరిమానుగా మలిచే ప్రక్రియ కొలిక్కి వచ్చింది. భక్తులు సిరిమాను కు పసుపు, కుంకుమ పూసి ప్రత్యేక పూజలు చేశారు. ఘటాలతో నీటిని తీసుకువచ్చి సిరిమానుకు అభిషేకం చేశారు. ఈ నెల 31న సిరిమానోత్సవం నిర్వహించనున్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

కొత్తవలస: మండలంలోని అప్పన్నపాలెం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఎస్.బీమయ్య అనే వ్యక్తిని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్‌ఈబీ) ఎస్‌ఐ పి. నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అరెస్టు చేశారు. నిందితుడి నుంచి ఆరు మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసు కుని కేసు నమోదు చేశారు.